శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## నెల్లూరు అభివృద్ధి కోసం ఎంపీగా కృషి చేశా



**నెల్లూరు సిటీ,జూన్17,ప్రభాతవార్త** నెల్లూరు ఎంపీగా నాలుగేళ్లలో జిల్లాకు ఎన్నో నిధులు తీసుకొచ్చానని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి.28వ డివిజన్లోని శాంతినగర్ 1వ వీధిలో సిమెంట్ రోడ్డుకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డివిజన్ ఇంచార్జ్ మదన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి నాలుగేళ్ల పూర్తిచేసుకున్న సందర్భంగా కేక్ కట్‌చేయించారు.ఈ సందర్భంగా ఆదాల మాట్లాడుతూ మినీ బైపాస్‌లో ఫ్లైఓవర్,బైపాస్‌లో 3ఫ్లైఓవర్లు,మంజూరు చేయించానన్నారు.నెల్లూరు రైల్వే స్టేషన్‌కు 100 కోట్ల రూపాయల నిధులను తీసుకోచ్చానని తెలిపారు.కేంద్రప్రభుత్వం నుంచి సాధారణంగా వచ్చే నిధులు కాకుండా అనేకశాఖల నుంచి అదనంగా నిధులు మంజూరు చేయించానని తెలిపారు.రూరల్ అభివృద్ధి కోసం 20కోట్లు సీఎం మంజూరు చేశారని తెలిపారు.సచివాలయ,వాలంటీర్ల వ్యవస్థ ద్వారా పేదలకు నేరుగా మేలు చేశారని కొనియాడారు.రూరల్ నియోజకవర్గంలో రోడ్లు తదితర సౌకర్యాలు త్వరితగతిన కల్పిస్తామని తెలిపారు.రూరల్‌లో ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ ఆనం విజయకుమార్‌రెడ్డి,విజయడైరీ చైర్మన్ రంగారెడ్డి,డివిజన్ ఇంచార్జి మదనమోహన్‌రెడ్డి,కార్పొరేటర్లు అవినాష్,సత్తార్, వైసీపీ నేతలు స్వర్ణ వెంకయ్య,కోటేశ్వరరెడ్డి,నవీన్‌కుమార్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## మద్యం దుకాణాలు తనీఖి చేసిన అధికారులు



**సీతారామపురం జూన్ 17 ప్రభాతవార్త** జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్ సైజ్ సూపరెండెంట్ ఆదేశాల మేరకు నెల్లూరు ఎక్సైజ్ అండ్ ప్రోహిబిషన్‌ఎస్ఐ శ్రీనివాసులు శనివారం సీతారామపురం రెండు ప్రభుత్వ మద్యం దుకాణాలను ఆఖస్మికంగాతనీఖి చేసి రికార్డులను మద్యం బాటిల్స్‌ను,నగదును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతు మద్యం దుఖాణాలలో అమ్మకాలు జరిపినా నగదును మరసటిరోజు క్రమం తప్పకుండా స క్రమంగా బ్యాంకులో జమ చేయాలని అన్నారు.బ్యాంకు నుండి జమ చేసిన నగదు రసీదులను క్షుణ్ణంగా పరిశీలించామని అన్నారు.ప్రభుత్వం నిర్దేశించిన సమయం ప్రకారం షాపులను నిర్వహించాలని అన్నారు. అదే విధంగా రికార్డులలో వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేస్తుండాలని అన్నారు.ప్రతి బాటిల్‌ను స్కాన్ చేసి అమ్మకాలు చేయాలని సూచించారు.మద్యం బాటిల్స్ ఎంఆర్‌పి కంటే ఎక్కువ రేట్లకు అమ్మరాదని అలా అమ్మిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.ఆయన వెంట సిబ్బంది మాలకొండయ్య ఉన్నారు.

## ఎంపిడివో కార్యాలయంలో అధికారులు తనిఖీ

**అల్లూరు, జూన్ 17 ప్రభాతవార్త** అల్లూరు ఎంపిడివో కార్యాలయంలో శనివారం నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ కార్యాలయ కార్యనిర్వాహణాధికారి చిరంజీవి ఎంపిడివో కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో శ్రీదేవి, ఇవోపిఆర్‌డి పెంచల వీరేంద్ర, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## వార్డు మెంబర్‌గా గెలవలేని మీరు సిఎంను విమర్శిస్తారా

అనంతసాగరం,జూన్17ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజకీయాల్లోకి వచ్చిన నాటి నుండి నారా లోకేష్ వార్డు మెంబర్‌గా కూడా గెవలేదని అలాంటి వ్యక్తి 80వేలకు పైచిలుకు మెజార్టీతో ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యునిగా గెలుపొందిన విక్రమ్‌రెడ్డి , 151స్థానాల్లో గెలుపొందిన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సంక్షేమ పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని వైసిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన అనంతసాగరంలో మండల పరిషత్ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర జరిగిందని అనంతసాగరంలో జరగిన సభలో ఆయన ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డిపై , ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డిపై విమర్శలు చేశారని అసలు ఇప్పటివరకు ప్రజా ప్రతినిధిగా గెలవని మీరు ఇలా విమర్శలు చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెయ్యల సంపూర్ణమ్మ, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి బిజువేముల ఓబులురెడ్డి, జెసిఎస్‌కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, రాష్ట్ర శాప్ డైరెక్టర్ కాలువ నర్సింహులు, సర్పంచ్ శోభ , నాయకులు బట్రెడ్డి జనార్ధన్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టుకున్న ఉలవపాడు పోలీసులు

ఉలవపాడు,జూన్17,ప్రభాతవార్త మండలంలోని మన్నేటికోట శివారు ప్రాంతాల్లో మన్నేరు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఒక ట్రాక్టర్‌ను ఉలవపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ యజమానిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఉలవపాడు ఎస్సై బాజిరెడ్డి తెలిపారు.అదేవిధంగా ఉలవపాడు మండలంలో ఎక్కడైనా మన్నేరు వాగు నుండి ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

## కొల్లూరు యువగళం పాదయాత్రలో టిడిపి నేత మాలేపాటి



కావలి, జూన్ 17 ప్రభాతవార్త తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు వెంకటగిరి నియోజకవర్గంలోని కలువాయి మండలం కొల్లూరు గ్రామ పంచాయతీలో జరుగుతున్న నారా లోకేష్ యువగళం పాదయాత్రలో టిడిపి నేతలతో తరలివెళ్లి పాల్గొన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ 129వ రోజు పాదయాత్రలో మాలేపాటి పాల్గొని నడిచారు. ఆయనతో ముచ్చటించారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి జెన్ని రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిట్రగుంటలో రైల్వే స్టాండింగ్ కమిటీ పర్యటన

బిట్రగుంట, జూన్ 17 ప్రభాతవార్త విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంటలో శనివారం రైల్వే స్టాండింగ్ కమిటీ అధికారుల బృందం పర్యటించింది. డివిజనల్ అడిషినల్ రైల్వే మేనేజర్ శ్రీకాంత్ నేతృత్వంలోని స్టాండింగ్ కమిటీ అధికారులు రైల్వే రన్నింగ్ రూమ్‌ని పరిశీలించారు. రైల్వే గార్డులు, డ్రైవర్లు విశ్రాంతి తీసుకునే రన్నింగ్ రూమ్‌లో వారికి అందుతున్న మౌలిక సదుపాయాలు గురించి వారు ఆరా తీశారు. కొత్తగా సౌకర్యాలు ఏదైనా కల్పించాలనే విషయమై గార్డులు, డ్రైవర్లను అడిగి తెలుసుకున్నారు. ఎడిఆర్‌యం వెంట డివిజనల్ సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత శిఖరాలు అధిరోహించాలి




**నెల్లూరు కార్పొరేషన్,జూన్17,ప్రభాతవార్త** విద్యార్థిని,విద్యార్థులకు విద్యతో పాటు విలువలు ఎంతో అవసరమని ప్రతి ఒక్క విద్యార్థి ప్రణాళిక,ఒక పద్దతి ప్రకారం అభిరుచి,అంకితభావం,పరిపూర్ణత వంటి ఐదు అంశాలను తప్పకుండా పాటించి తల్లిదండ్రులు గర్వపడేలా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు.శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న అణిముత్యాలు జిల్లాస్థాయి కార్యక్రమంలో ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి,జిల్లా కలెక్టర్ హరినారాయణన్‌తో కలిసి పాల్గొన్న మంత్రి పదో తరగతి,ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థిని,విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసి సత్కరించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు టెన్త్,ఇంటర్‌లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు.రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల్లో చైతన్యం,స్ఫూర్తి నింపేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు.ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులకి ఇకపై కూడా ఇదే స్ఫూర్తితో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు.ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి సీఎం అధికారం చేపట్టిన తర్వాత విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చారని చెప్పారు.సుమారు 58వేల కోట్ల రూపాయలు విద్యార్థులకు ఖర్చు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు.విద్యార్థులందరూ మంచి విలువలతో విద్యనభ్యసించి ఉన్నతంగా స్థిరపడాలని పిలుపునిచ్చారు.అనంతరం జిల్లాలోని జిల్లా పరిషత్,గురుకుల పాఠశాలల్లో పదో తరగతి,ఇంటర్మీడియట్లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులను సర్టిఫికెట్,మెడల్‌తో సత్కరించి నగదు పురస్కారాలు అందించారు.విద్యార్థుల తల్లిదండ్రులు గురువులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి గంగభవాని,సమగ్ర శిక్ష ఏపిసి ఉషారాణి,జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య,ఐటిడీఏ పిఓ మందా రాణి,వివిధ పాఠశాలల అధ్యాపకులు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# విమర్శించే ముందు ఆలోచించాలి : ఎమ్మెల్యే



చేజర్ల,జూన్17ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని విమర్శించే ముందు ఆలోచించి మాట్లాడాలని ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పాతపాడు సచివాలయం పరిధిలోని ఓబులాయపల్లి , కొండలరాయుడు కండ్రిక గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరో వ్రాసిఇచ్చిన స్క్రిప్టును చదివి వినిపించడం మాత్రమే తెలిసిన లోకేష్ సిఎంను, ఎమ్మెల్యేలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. మేకపాటి కుటుంబం 5దశాబ్దాలుగా రాజకీయంలో ఉన్నామని తమ కుటుంబం ఎక్కడా అవినీతికి పాల్పడిన దాఖలాలు లేవని ఈవిషయాన్ని గుర్తెరిగి విమర్శిస్తే బాగుంటుందన్నారు. నియోజకవర్గంలో యువగళం పేరుతో పర్యటించిన లోకేష్ ప్రధాన గ్రామాలను వదిలి శివారు గ్రామాల్లో తిరిగడం అక్కడి పరిస్థితులు , జరిగిన అభివృద్ధి గురించి తెలుసుకోలేని ఆయన ఎవరో రాసిఇచ్చిన స్క్రిప్టును చదవడం హాస్యాస్పదమన్నారు. మేకపాటి హయాంలో అవినీతి జరిగిందనే మీరు దాన్ని నిరూపించేందుకు ఎంత సమయం కావాలో తెలపాలన్నారు. దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పారిశ్రామికంగా ఆత్మకూరును అభివృద్ధి చేస్తే దాన్ని విమర్శించడం ఎంత వరకు సమంజసమన్నారు. ఆత్మకూరు మండలం నారంపేట వద్ద ఏర్పాటు చేసిన ఎం.ఎస్.ఎం.వి పార్క్‌లో ఏర్పాటు చేయదలచుకున్న చెంచోరియన్ పార్క్ పక్క జిల్లాకు వెళ్ళిపోయిందని విమర్శలు చేస్తున్నారని అందులో గల నిజాలను తెలుసుకొని విమర్శిస్తే బాగుంటుందన్నారు. చెంచోరియన్ కంపెనీ ఏర్పాటు చేసే సమయంలో నారంపేట వద్ద ఇంకా భూసేకరణ జరుగుతుందని ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి చెంచోరియన్ కంపెనీ ని సమీప ప్రాంతంలోనే అభివృద్ధి జరిగిన ప్రాంతంలో ఏర్పాటు చేయాలని సూచించడంతో ఆత్మకూరు నియోజకవర్గానికి కిలోమీటరు దూరంలో దాన్ని ఏర్పాటు చేసినట్లు విమర్శిస్తున్నారని నిజాలు తెలుసుకొని విమర్శిస్తే బాగుంటుందన్నారు. పాతపాడు సచివాలయ పరిధిలో 9.8కోట్లు సంక్షేమం, అభివృద్ధికోసం ఖర్చు పెట్టామన్నారు. ఓబులాయపల్లి నుంచి కొండలరాయుడు కండ్రికకు 3కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం గతంలో ఆగిపోయిందని ఈ విషయాన్ని కేంద్ర మంత్రి నితిన్ గడ్కారే దృష్టికి తీసుకెళ్ళి పిఎంజివైసి కింద రోడ్డు మంజూరుకు కృషి చేస్తామని, వచ్చే ఏడాదిలోగా రోడ్డు నిర్మాణాన్ని పూర్తిచేస్తామన్నారు. గ్రామాల్లో ఏ గడపకు వెళ్ళినా ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని , జనాలను చూపేఆదరణను ఓర్వలేక ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు .ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి , జడ్పీటిసి సభ్యులు పీర్ల పార్థసారధి, వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాలిరెడ్డి సుధాకర్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# సచివాలయాలను తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్,జూన్17,ప్రభాతవార్త** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని స్థానిక 5/1,5/2,6/1,6/2 స్టోన్ హౌస్ పేట పప్పుల వీధి వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్‌మర్మత్ శనివారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా సచివాలయంలో ఇన్స్పెక్షన్ రిజిష్టరు,నోటీస్‌బోర్డు,హాజరు రిజిస్టర్,స్పందన రిజిష్టర్ వివిధ సంక్షేమ పథకాల రిజిష్టర్లు పరిశీలించారు.పెండింగ్‌లో ఉన్న సేవలను గడువులోపు పూర్తి చేయాలని,సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయ కార్యదర్శులకు కమిషనర్ సూచించారు.స్పందన,జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు,నాడు-నేడు పనుల పురోగతి,ఆస్తిపన్ను,యూజర్ చార్జీలు వసూళ్లను సచివాలయకార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు.ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని,తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపల అందుకోవాలని సూచించారు.జగనన్న కాలనీ లేఅవుట్లు పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు.అనంతరం స్థానిక పప్పులవీధి మున్సిపల్ కాంప్లెక్స్ వీధిలో స్పందన ఫిర్యాదును అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు.వీధిలో రాకపోకలకు అడ్డుగా నిలుపుతున్న పార్శిల్ లారీలు వలన ఇతర వాణిజ్య వ్యాపారులకు,స్థానికులకు కలుగుతున్న అసౌకర్యాన్ని కమిషనర్ ప్రత్యక్షంగా గమనించారు.భారీస్థాయిలో సరుకులు ఎగుమతి,దిగుమతులు జరుపుకునేందుకు ఇతర ప్రాంతాల్లో గోదామలను ఏర్పాటు చేసుకోవాలని,అడ్డంకులకు 3రోజుల్లోగా పూర్తిస్థాయిలో తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జరుపుకోవాలని నిర్వహకులకు కమిషనర్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు,సచివాలయాల కార్యదర్శులు పాల్గొన్నారు.

# టిడ్కో గృహ లబ్ధిదారులకు అవగాహన కల్పించండి



**నెల్లూరు కార్పొరేషన్,జూన్17,ప్రభాతవార్త** అర్హులైన టిడ్కో గృహాల లబ్ధిదారులకు అవగాహన కల్పించి,రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ అధికారులకు సూచించారు.ప్రతి శనివారం నిర్వహించే హౌసింగ్‌డే లో భాగంగా స్థానిక వెంకటేశ్వరపురం టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణంలో జరిగిన లబ్ధిదారుల అవగాహన సదస్సులో అధికారులతో కలిసి కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రిజిస్ట్రేషన్,మార్టుగేజ్ పూర్తయిన గృహాలను వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని సూచించారు.స్థానిక గృహ సముదాయాలలో ఒక బ్లాక్‌కు సంబంధించి ఇప్పటివరకు 706 మంది లబ్ధిదారులులకు గృహరుణాలు మంజూరు అయ్యాయని,365,430చ.అ వైశాల్యం గల గృహాలకు వారంతా ధరఖాస్తులు చేస్తుకున్నారని తెలిపారు.అందులో 454 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసి గృహాలను అందజేసామని,136మందికి మార్టుగేజ్ డీడ్ పెండింగ్‌లో ఉందని వివరించారు.ధరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న లబ్ధిదారులకు అవగాహన కల్పించి గృహాల స్వాదీనం పొందేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు కమిషనర్ ఆదేశించారు. విద్యుత్,వీధి దీపాలు,సిసి కెమెరాలు,మంచినీరు,డ్రైన్లు,రోడ్డు మార్గాలు వంటి మౌళిక సదుపాయాలను కల్పించి లబ్ధిదారులకు గృహాలను కేటాయించామని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడ్కో ఈఈ ఉమాశంకర శాస్త్రి,హౌసింగ్ కార్పొరేషన్ ఈఈ,డిఈ,ఏఈలు,మెప్మా విభాగం అధికారులు,నగరపాలక సంస్థ అధికారులు,సచివాలయ వెల్ఫేర్ అధికారులు,అమెనిటిస్‌కార్యదర్శులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే గడపగడపకు మన ప్రభుత్వం

కోవూరు, జూన్ 17 ప్రభాతవార్త : కోవూరు పంచాయతీ పరిధిలోని వేమారెడ్డితోట ప్రాంతం నుంచి ఆదివారం ఉదయం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మండల పార్టీ కన్వీనర్ ఎన్. సుబ్బారెడ్డి తెలిపారు. కోవూరులోని కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి హాజరవుతారని, అన్ని శాఖల అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

## అర్హులందరికి పనికల్పిస్తాం

వరికుంటపాడు,జూన్17,ప్రభాతవార్తఃఉపాదిహామీ పదకంలో జాబ్‌కార్డులు కల్గిన ప్రతివక్కరికి పనికల్పిస్తామని ఉదయగిరి క్లస్టర్ ఎ.పి.డి గాయత్రీదేవి అన్నారు.శనివారం స్తానిక ఉపాదిహామీ కార్యాలయంలో సిబ్బందిలో సమీక్షాసమావేశం నిర్వహించారు.ఈసందర్భంగ ఆమె మాట్లాడుతు కలెక్టర్ ఆదేశాలమేరకు ఎస్.సి ఎస్.టి,వికలాంగులకు పనికల్పించేవిదంగ స్పెషల్‌డ్రైవ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.ఎస్.సిలకు సంబందించి షుమారు 500కుటుంబాలు పనికి రావడంలేదని ఎస్.టి కుటుంబాలు 130కుటుంబాలు పనికిరాకపోగ వికలాంగులకు సంబందించి 250కుటుంబాలు పనికి దూరంగవున్నారని వారందరికి సిబ్బందితోకలసి అవగాహన కల్పించి పనులు కల్పిస్తామన్నారు.హార్టికల్చర్‌కు సంబందించి అవసరమైన రైతులు దరఖాస్తుచేసుకోవాలన్నారు.బ్యాంక్ అకౌంట్‌కి ఆదార్ లింక్‌కానివారు తప్పనిసరిగ లింక్ చేసుకోవాలన్నారు.నవరత్నాలు పేదలందరికి ఇల్లులో భాగంగ మంజూరైన అబ్దిదారులకు 90రోజుల పనిదినాలు కల్పిస్తామన్నారు.వరికుంటపాడు మండలానికి ప్రతిరోజు 400మంది కూలీలు పనిచేసేల టార్గెట్లు ఇవ్వడం జరిగిందని చెప్పారు.సిబ్బంది ఎవరైన అక్రమాలకు పాల్పడిన దొంగ మస్టర్లు వేసిన వారిపై క్రమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఇన్‌చార్చ్ ఎ.పి.ఒ హాజరత్,క్లస్టర్ టి.ఎ చెన్నయ్య,తదితరులు పాల్గొన్నారు.

## స్పీడు పెంచిన కాకర్ల



వరికుంటపాడు,జూన్17,ప్రభాతవార్తఃతెలుగుదేశంపార్టీ జాతీయప్రదాన కార్యదర్శి నారా లోకేష్ స్పూర్తితో సమాజిక సేవలు చేస్తున్న కాకర్ల ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ తన స్పీడునుపెంచి ఆపదలో వచ్చినవారిని ఆదుకుంటు సామాన్యప్రజానీకంలో తనదైన ముద్రవేసుకుంటున్నారు.శనివారం మండలపరిదిలోని తూర్పు బోయమడుగుల గ్రామంలో పర్యటించిన కాకర్ల సురేష్ ముందుగ చిలకపాటి వంశస్తులు నూతనంగ నిర్మిస్తున్నటువంటి నాగార్పమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేకపూజలునిర్వహించారు.అనంతరం రచ్చబండవద్దకు చేరుకొని అక్కడవున్నటువంటి పెద్దలతో మహిళలతో మాటామంతి కలిపారు.అలాగే గుండుబోయిన నాగేష్ అనేవ్యక్తికి అనారోగ్యంతో బాదపడుతుండగ 5000రూపాయల నగదును అందజేశారు.అలాగే చిలకపాటి వెంకటేశ్వర్లుకు 5000వేల రూపాయల నగదును అందజేశారు.అలాగే గడ్డం తిరమలేష్ అనే వికలాంగ యువకుడు తనకు జెరాక్స్ మిషన్‌ను అందించాలని సహాయంచేస్తే కుటుంబానికి బాసటగా వుంటానని కోరగ త్వరలో అందజేస్తానని హామీఇచ్చారు.అనంతరం అలివేలుమంగాపురం గ్రామంలో రాములవారి ఉత్సవంలో పాల్గొని ప్రత్యేకపూజలు నిర్వహించి స్తానికులతో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో నాదేండ్ల నారయ్య, మాగంటి మాలకొండయ్య,మాగంటి రవి,గుమ్మల్ల నాగేశ్వరరావు,ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులపాలిట కొంగుబంగారం మానసాదేవి



వరికుంటపాడు, జూన్17,ప్రభాతవార్తఃభక్తులపాలిట కొంగుబంగారంలా చల్లా వంశస్తుల ఆరాద్యదేవత శ్రీమానసాదేవి అమ్మవారి బ్రహ్మోత్సవాలు రెండవరోజు ఘనంగా జరిగాయి.చండీహోమం,శ్రీమానసాదేవి స్త్రీసూక్త ,సర్పసూక్త నవగ్రహహోమాలు నిర్వహించి ఆలయ అర్చకులు భక్తులకు గోత్రనామాలతో పూజలు నిర్వహించారు.భక్తులు నియమ నిష్టలతో అమ్మవారిని దర్శించుకొని తీర్ద ప్రసాదాలను స్వీకరించారు.అమ్మవారికి గ్రామోత్సవం ఘనంగ నిర్వహించారు.అన్నదాన కార్యక్రమం చేపట్టారు..విద్యుత్ దీపాలతో ఆలయాన్ని ప్రత్యేకంగ అలంకరించారు.

## కొత్తపాళెంలో కాకర్ల పరామర్శలు



జలదంకి,జూన్17,ప్రభాతవార్తఃజలదంకి మండలం కొత్తపాళెంలో శనివారం కాకర్ల చారిటబుల్‌ట్రస్ట్ చైర్మన్ కాకర్ల సురేష్ పలు కుటుంబాలను పరామర్శించారు గ్రామానికి చెందిన మందాడి కొండయ్య ఇటీవల అనారోగ్యం బారీనపడి కునారిల్లుతున్న వైనాన్ని తెలుసుకొని ఆయన నివాసానికి వెళ్ళి పలకరించారు.ఆరోగ్య స్తితిగతులనుగూర్చి అడిగితెలుసుకున్నారు.అధైర్యపడవద్దని బుజంతట్టారు.పదివేలరూపాయల ఆర్దికసాయం అందజేశారు.అలాగే ఇటీవల కరంటుషాక్‌కు గురై మృతిచెందిన తలపల తిరుపతయ్య అనే గిరిజనుడి నివాసానికి వెళ్ళి కటుంబసభ్యులను కలసి వారితో మాట్లాడారు.తిరుపతయ్య మృతి తమను ఎంతో కలచివేసిందనిరెక్కాడితేకాని డొక్కాడని పేదవాడు ఇలా అకాలమృత్యవాత పడడం కటుంబాన్ని వీదినపడేసిందని విచారం వ్యక్తంచేశాడు.10వేలరూపాయల ఆర్దికసాయం అందజేశాడు.అలాగే గ్రామంలో లోకిరెడ్డి మాల్యాద్రిరెడ్డి,మహేంద్రరెడ్డిల గడ్డివాములు అగ్నిప్రమాదంలో కాలిబూడిదైన నేపద్యంలో ఆరైతులను పరామర్శించి వారికి 10వేల వంతున సాయం చేశారు.ఇలా గ్రామంలో అందరిని పలకరిస్తూ యోగక్షేమాలు అడిగితెలుసుకుంటు,సమస్యలను వాకబుచేస్తూ ముందుకు కదలడంఅందరిని ముగ్దులను చేసింది.కాకర్ల కలివిడి తనానికి ముఖ్యంగా రైతు,మహిళాలోకం సంబరపడడం విశేషం.ఈకార్యక్రమంలో ఆయనవెంట తెలుగుదేశంపార్టీనేతలు గునపాటి.వెంకటేశ్వరరెడ్డి,గ్రామ మాజీ ఉపసర్పంచ్ వెంకటరమణారెడ్డి,వేములపాడు మాజీ సర్పంచ్ మద్దూరు శ్రీనివాసులరెడ్డి,పంచాయతి వార్డు సభ్యులు జ్యోతి శ్రీనివాసులు,తలపల విజయమ్మ,పరిమి శ్రీహరినాయుడు,సోమవరప్పాడు టి.డి.పి గ్రామ కమిటి సభ్యులు మదన్,శ్రీహరి,కోటా సుబ్బారెడ్డి జయంతి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవని ఆరోగ్యరథ వ్యాదినిర్ధారణ పరీక్షలు



జలదంకి,జూన్17,ప్రభాతవార్తఃఅందరికి ఆరోగ్యమస్తులో భాగంగ ఉదయగిరి నియోజకవర్గ ప్రజలకోసం సేవలందిస్తున్న కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ సంజీవని ఆరోగ్యరథంద్వారా శనివారం జలదంకి మండలం కొత్తపాళెంలో వ్యాదినిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.గ్రామానికి చెందిన 130మందికి పలు రకాల వైద్యపరీక్షలు చేసి ఉచిత మందులు పంపిణీచేశారు.అలాగే మరో 90మందికి దృష్టిలోపం వున్నవారకి పరీక్షలుచేసి చికిత్సను అందజేశారు.ఈరథం గ్రామానకి వచ్చేసిన విషయంతెలుసుకున్న గ్రామస్తులు ఉదయంనుంచే బారులుతీరి ఓపి నమోదుచేయించుకోవడం కనిపించింది.సేవలందిస్తున్న శిబిరంవద్దకు కాకర్ల సురేష్ పర్యవేక్షించారు.రోగులను ఆప్యాయంగ పలకరించి అక్కునచేర్చుకున్నారు.వైద్యసేవలు భేషుగ్గావున్నాయయ్యా మీసాయం మరువలేమని పలువురు పేదలు రెండుచేతులుజోడించి దండంపెట్టడం గమనార్హం.ఇటువంటి వైద్యపరీక్షలు మావూరిచరిత్రలో ఇదేప్రదమమంటు వారు ఆనందభాష్పాలు రాల్చడం కనిపించింది.

## పదిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

నెల్లూరు కార్పొరేషన్,జూన్17,ప్రభాతవార్త జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో పదోతరగతి పరీక్షల్లో అత్యుత్తమ మా ర్కులు సాధించిన 26మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలతో అభినందించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి గంగాభవాని ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం ఉదయం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో నిర్వహించిన జగనన్న ఆణిముత్యాలు జిల్లాస్థాయి కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి,ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి,కలెక్టర్ హరినారాయణన్ చేతుల మీదుగా విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేసి సత్కరించినట్లు ఆమె తెలిపారు.జిల్లాలో మొదటి స్థానంలో నిలిచిన 10మంది విద్యార్థులకు ఒక బంగారు పతకం,సర్టిఫికెట్,50వేల రూపాయల నగదు ప్రోత్సాహం,రెండవ స్థానంలో నిలిచిన 8మంది విద్యార్థులకు వెండి పతకం,సరిఫికెట్, 30వేల రూపాయల నగదు ప్రోత్సాహకం,మూడో స్థానంలో నిలిచిన నిలిచిన 8మంది విద్యార్థులకు రజిత పథకం,సర్టిఫికెట్,15వేల రూపాయల నగదు ప్రోత్సాహకాలను అందించినట్లు ఆమె చెప్పారు. విద్యార్థులతోపాటు వారి తల్లిదండ్రులు,ఆయా పాఠశాలల అధ్యాపకులను శాలువా,జ్ఞాపికతో సత్కరించినట్లు ఆమె పేర్కొన్నారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కరించాలని మంత్రి కాకాణి ఆదేశం



నెల్లూరు కార్పొరేషన్,జూన్17,ప్రభాతవార్త సర్వేపల్లి నియోజకవర్గంలో రెవెన్యూ సమస్యలు రెండున్నర నెలల్లో పరిష్కరించాలని రాష్ట్ర వ్యవసాయ,స హకార,మార్కెటింగ్,ఫుడ్ ప్రాసెసింగ్ శాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్లో సర్వేపల్లి నియోజకవర్గంలోని రెవెన్యూ సమస్యలపై జిల్లా కలెక్టర్ హరినారాయణన్,జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్ సమక్షంలో నెల్లూరు ఆర్డీవో నియోజకవర్గంలోని తహశీల్దార్లు,రెవెన్యూ ఇన్స్పెక్టర్లతో శనివారం రెండవ సమీక్ష చేశారు.ఈ సమావేశంలో మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 15రోజుల క్రితం మొదటి సమావేశం జరిగిందని,మొదటి సమావేశంలో చర్చించిన కొన్ని అంశాలు పరిష్కారమయ్యాయని,ఇది మంచి పరిణామమన్నారు.మిగిలినవి కూడా రాబోయే 75రోజుల్లో పరిష్కరించాలని సూచించారు.ప్రతి అధికారి ప్రజల సమస్యలను తమ సమస్యలుగా భావించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.నెలటూరు పునరావాసానికి సంబంధించి మత్స్యకారులకు తీరప్రాంతాలలోనే స్థలాలు ఇవ్వాలని అన్నారు.జిల్లా కలెక్టర్ హరినారాయణన్ మాట్లాడుతూ మంత్రి రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలను 100శాతం పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.గత15రోజుల్లో కొన్ని పరిష్కారమయ్యాయని మిగిలిన వాటిని కూడా త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు.క్షేత్ర స్థాయిలో రైతులు ఇబ్బందులు పడకుండా భూసమస్యలను తర్వగా పరిష్కరించాలన్నారు.భూ సమస్యలకు సంబంధించిన ప్రతిపాదనలు ఈ నెల 27 నాటికి కలెక్టర్ కార్యాలయానికి పంపాలన్నారు.నెలటూరు పునరావాస విషయంలో జాయింట్ కలెక్టర్,ఆర్డీవో కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి రామాయపట్నంలో ఇచ్చిన విధంగా చేయుటట్లు చర్యలు తీసుకోవాలన్నారు.మండల తహశీల్దార్లకు సమస్యల పరిష్కార విషయంలో అనుమానాలు ఉంటే జాయింట్ కలెక్టర్‌ను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు.ఈ సమావేశంలో ఆర్డీవో మాలోల,సిపిఓరాజు తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకం ద్వారా ప్రజల సమస్యలు పరిష్కారం

**బుచ్చి జూన్ 17 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం ఎంపిడిఒ కార్యాలయంలో జగనన్న సురక్ష పథకం పై తహసిల్దారు సుధీర్‌కుమార్,ఎంపిడిఒ పెంచలశ్యామ్,డిప్యూటి తహసిల్దారు విజయ్‌కుమార్ నేతృత్వంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. జూన్ 23 నుండి జులై 23 వరకు వాలింటర్ స్థాయి నుండి మండలస్థాయి అధికారులందరు టీమ్స్‌గా ఏర్పడి ఇంటింటికి వెళ్లి 9 రకాల సేవలు అందిస్తారని వారు తెలిపారు.ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇంటిగ్రేటేడ్ సర్టిఫికేట్,ఇన్‌కం సర్టిఫికేట్, జనన ధృవీకరణ సర్టిఫికేట్, డేత్ సర్టిఫికేట్, వివాహ సర్టిఫికేట్, ఆస్తుల మార్పు, ప్యామిలి మెంబర్ సర్టిఫికేట్,ఆదార్ అప్‌డేషన్, కౌలు సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూస్ ఏఇ వినయ్‌కుమార్,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంతల, పలుశాఖల అదికారులు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కష్టపడి కాదు ఇష్టపడి చదవండి



బుచ్చి జూన్ 17 ప్రభాతవార్త కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఆర్యవైశ్య ప్రముఖులు ఎం.వి శేషయ్య సూచించారు. బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీ పరిధిలోని శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌లో మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతు గత సంవత్సరం అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ సంవత్సరానికి సంబంధించి పుస్తకాలు రైటింగ్ ప్యాడ్ జామింట్రీబాక్స్ ,స్కెచ్‌సెట్ పెన్సిల్‌స్కేటు బ్యాగు నోటి పుస్తకాలు అందజేశారు.15 మంది విద్యార్థులకు ఉత్తమ పురస్కారాలు అందజేశారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతు శ్రీగోపాలకృష్ణయ్యస్కూల్ గత 33 సంవత్సరాల నుండి బుచ్చిరెడ్డిపాళెంలో అతి తక్కువ పీజుతో నాణ్యమైన విద్యను అందిస్తు ఎంతో మంది పేద విద్యార్థులను ఆదరిస్తు వారికి మంచి చదువు అందించిన ఘనత శ్రీగోపాలకృష్ణయ్య స్కూల్‌కి దక్కిందని అన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు కొన్ని సూచనలు చేశారు. ఈరోజు పాఠశాలలో తల్లిదండ్రులకు టెక్నో సోల్యూషన్స్ మీద పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ జరిగింది.ఈకార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ నేలనూతల శ్రీదర్ , పోలిశెట్టి వెంకటేశ్వర్లు, దర్శి వెంకటేశ్వర్లు, నేలనూతల శ్రీదర్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కారుబోల్తా ఒకరు మృతు



బుచ్చి జూన్ 17 ప్రభాతవార్త బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రాజుపాళెంరోడ్డులో ఇస్కపాళెం వద్ద కారు బోల్తా పడ్డ సంఘటనలో ఒక వ్యక్తి మృతి చెందాడు. వింజమూరుకి చెందిన షేక్.మస్తాన్ అనే వ్యక్తి ఇస్కపాలెం వడ్డిపాలెం వెలుతుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తపి ్పంచబోయి కారు అదుపు తప్పి చెట్టును ఢీకొంది.వెంటనే మస్తాన్‌ని బుచ్చిరెడ్డిపాలెంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.వైద్యులు వెంటనే ఆయనకు



వైద్యసేవలు అందించారు.కాని ఆయన మృతి చెందినట్లు తెలిసింది.పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతే సియం జగనన్న ధ్యేయం !





**కావలి, జూన్ 17 ప్రభాతవార్త** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల అభ్యున్నతే ధ్యేయంగా పెట్టుకొని నాడు-నేడు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి పట్టణ పాతవూరు హైస్కూలులో శనివారం 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. పదవ తరగతి, జూనియర్ ఇంటర్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నగదు బహుమతితో పాటు మెరిట్ సర్టిఫికేట్స్, మెడల్స్ అందజేశారు. కిక్కిరిసిన విద్యార్థులనుద్దేశించి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనదైన శైలిలో మాట్లాడి విద్యార్థులను ఆకర్షించారు. ప్రభుత్వ విద్యకు పెద్దపీట వేయాలన్న సంకల్పంతో నాడు-నేడు కింద కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకే దక్కిందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న పేద విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి విద్య పట్ల ఆసక్తిని పెంపొందించామన్నారు. కార్పొరేట్ పాఠశాలలకే పరిమితమైన ఆంగ్ల మాధ్యమాన్ని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారన్నారు. పేద విద్యార్థులు ఆంగ్లంలో అనర్ఘళంగా మాట్లాడాలన్న తపనతో జగనన్న ఎంతో మంది వ్యతిరేకిస్తున్నప్పటికీ ఇంగ్లీషును ప్రవేశపెట్టారన్నారు. నేడు పేద విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో సంతోషంగా వున్నారన్నారు. కార్పొరేట్ పాఠశాలలో క్వాలిఫైయిడ్ టీచర్లు తక్కువుగా వుంటారన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ప్రతి ఉపాధ్యాయిని, ఉపాధ్యాయుడు క్వాలిఫైయిడ్ టీచర్లేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులు బాగా చదవాలన్న ఉద్దేశంతో జగనన్న ఆణిముత్యాలు అనే కార్యక్రమం ద్వారా ప్రతిభావంతులైన విద్యార్థులకు సత్కారాలతో పాటు వారి భవిష్యత్‌కు బంగారు బాట వేయడం జరుగుతుందన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి బాగా చదివి పుట్టిన గడ్డకు, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తేవాలన్నారు.ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశాభివృద్ధికి పాటుపడాలన్నారు. పాఠశాల స్థాయిలోనే క్రమ శిక్షణతో ఉన్నత శిఖరాలకు విద్యార్థులు చేరుకోవాలన్నారు. ప్రతిభకు జగనన్న ప్రభుత్వం పట్టంకట్టిందన్నారు. అందువల్ల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇష్టపడి అంకితభావంతో చదివి లక్ష్యాలను ఛేదించాలన్నారు. కావలి పట్టణ పాతవూరు మున్సిపల్ హైస్కూలులో తొలిసారిగా జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమాన్ని తాను ప్రారంభించడం ప్రతిభ గల విద్యార్థులను సత్కరించడం ఎంతో సంతోషంగా వుందన్నారు. అనంతరం విద్యార్థులందరికి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్వయంగా భోజనం వడ్డించి విద్యార్థులను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కిరణ్, ఎంఇవో శ్రీధర్, కావలి ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్, ప్రముఖ రియల్టర్ జనిగర్ల మహేంద్ర యాదవ్,అల్లూరు మండల నేత దండా కృష్ణారెడ్డి, వైసిపి నేతలు పొనుగోటి అనూరాధ, కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, గంధం ప్రసన్నాంజనేయులు, కనమర్లపూడి నారాయణ, నాయుడు రాంప్రసాద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ తోట లావణ్యకుమారి, దామిశెట్టి సుధీర్‌నాయుడు, కలగయ్య, వాకా శ్రీనివాసులరెడ్డి, కనపర్తి రాజశేఖర్, రేమాల గోవిందరెడ్డి, నాగాచారి, ప్రభాకర్‌చౌదరి, సిఎస్ డిటి పొనుగోటి వెంకట్రామిరెడ్డి, పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



**బిట్రగుంట, జూన్ 17 ప్రభాతవార్త** జులై 1 నుండి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డివిజనల్ అభివృద్ధి అధికారిణి ఎస్.కనకదుర్గభవాని ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి నిర్వహించిన సమావేశంలో పలు ఆదేశాలు జారీ చేశారు. మండలంలో ఎంపిడివో, తహాశీల్దార్లతో రెండు టీములు ఏర్పాటు చేసి జులై 1 నుండి ప్రతి సచివాలయాన్ని సందర్శించి అక్కడికక్కడే ప్రజలకు అవసరమైన అన్ని ధృవీకరణ పత్రాలను అందజేయడం జరుగు తుందన్నారు. ప్రతి వాలంటీర్ వారికి కేటాయించిన 50 కుటుంబాలలో సర్వే చేసి వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలు, సమస్యలు గుర్తించి యాప్‌లో నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మండల టీమ్ సందర్శించినప్పుడు వారి సమస్యలను సచివాలయంలోనే పరిష్కరించే విధంగా ప్రభుత్వం ఈ కార్యక్రమం రూపొందించిందన్నారు. సమావేశంలో ఎంపిడివో అమ్మిశెట్టి సుబ్బారావు, తహాశీల్దార్ పసుపులేటి హేమంత్‌కుమార్, మండలంలోని పంచాయతీ, రెవెన్యూ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## విశ్వనాధరావుపేట మహిళా జూనియర్ కళాశాలకు ఆర్టీసి సర్వీసు నడపాలి



**బిట్రగుంట, జూన్ 17 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట పంచాయతీ పరిధిలో వున్న జిల్లా పరిషత్ ప్లస్ 2 ఉన్నత పాఠశాలకు ఆర్టీసి సర్వీసుని నడపాలని మండల వైసిపి నేతలు కావలి ఆర్టీసి డిపో మేనేజర్ శ్రీనివాసులుకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి సిఫారసు లేఖను డిపో మేనేజర్‌కు అందించారు. విశ్వనాధరావుపేట ప్లస్ 2 ఉన్నత పాఠశాలకు అనుబంధంగా నాగులవరం, చెంచులక్ష్మీపురం, బోగోలు, కప్పరాళ్ళతిప్ప, ఉమామహేశ్వరపురం, ముంగమూరు, కోవూరుపల్లి, రామస్వామిపాళెంగ్రామాలు వున్నాయని అక్కడికి వెళ్లి విభ్యసించాలంటే ఆటోలలో ప్రయాణించాల్సి వస్తుందని దీనివల్ల పలు ప్రమాదాలకు గురికావడంతో పాటు సకాలానికి పేద విద్యార్థులు చేరుకోలేక పోతున్నారని తన దృష్టికి రావడంతో ప్రత్యేక బస్సు సర్వీస్‌ను నడపాలని ఆలేఖలో ఎమ్మెల్యేపేర్కొ న్నారు .డియంకు లేఖను అందించిన వారిలో వైసిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఎంపిటిసి ఎ.కె.సుందర్‌రాజ్, మండల వైసిపి యువత అధ్యక్షులు మేకల శ్రీనివాసులు, నేతలు గందూరు శ్రీని వాసులు, తూపిలి మురళి తదితరులు వున్నారు.

## జవహర్ భారతి డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**కావలి రూరల్, జూన్ 17 ప్రభాతవార్త** 2023-24 విద్యాసంవత్సరానికి సంబంధించి కావలి జవహర్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ కోర్సులలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రాజగోపాల్‌రెడ్డి తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి డిగ్రీలో సింగిల్ సబ్జెక్టు మేజర్‌గా కొత్త విద్యా విధానం ఉన్నత విద్యాశాఖ ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ మార్పును విద్యార్థులు గమనించాలని కోరారు. డిగ్రీలో ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కావలి పాలిటెక్నిక్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ ల్యాబ్ ఎక్విప్మెంట్



**కావలి రూరల్, జూన్ 17 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం రుద్రకోటలోని కావలి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నందు అత్యాధునిక ఎలక్ట్రానిక్స్ ల్యాబ్ ఎక్విప్మెంట్‌ని సమకూర్చడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుశీల్‌కుమార్‌ప్రియ తెలిపారు. ఎక్విప్మెంట్ నందు ముఖ్యంగా పిఎల్‌సి ట్రెనర్ కిట్స్‌తో పాటు వాటికి సంబంధించిన సాఫ్ట్‌వేర్, వర్కింగ్ మోడల్స్ కూడా వున్నాయని తెలిపారు. ఈ ల్యాబ్ ఇఇఇ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా వుంటుందని, వారు ఇండస్ట్రీకి వెళ్లినప్పుడు ఈ బేసిక్స్ అవసరమని తెలిపారు. ఇందుకు గాను ఫండ్ సమకూర్చిన కమీషనర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ సి.నాగమణికి కళాశాల తరపున ప్రిన్సిపాల్ ధన్యవాదాలు తెలిపారు.

## ఎంపిపిపైదాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**ఆత్మకూరు,జూన్17ప్రభాతవార్త:** కాకినాడు జిల్లా రౌతులపూడి మండలాధ్యక్షురాలు విజయలక్ష్మిపై దాడికి పాల ్పడిన గిరిజన నేతలపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని నెల్లూరుజిల్లా ఎంపిపి ల సంఘం అధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి కోరారు. గిరిజన మహిళ రౌతులపూడి విజయలక్ష్మి ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి చైర్మెన్‌గా వ్యవహరిస్తున్న ఆమెను పిహెచ్‌సి ప్రారంభానికి ఆహ్వానించకపోవడం ప్రశ్నిస్తే దాడికి పాల్పడడం ఎంతవరకు సమంజసమన్నారు. గిరిజన తెగకు చెందిన మహిళ ఎంపిపి స్థానంలో ఉన్నప్పటికీ ఆమెకు ఇవ్వాల్సినగౌరవం ఇవ్వకపోగా దాడులకు పాల్పడడం రాజ్యాంగాన్ని అపహాస్యంచేపినట్లని ఆయన మండిపడ్డారు. ఈ దాడినితీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు.

## గృహ నిర్మాణాలపై అలసత్వం వద్దు



కోవూరు, జూన్ 17 ప్రభాతవార్త : జగనన్న కాలనీల్లో జరుగుతున్న గృహ నిర్మాణాలపై ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అలసత్వం ప్రదర్శించకుండా నిర్మాణాలు మరింత వేగవంతం అయ్యేలా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం మండలంలోని అన్ని సచివాలయాల్లో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంజనీరింగ్ అసిస్టెంట్ వారి వారి పరిధిలో రోజూవారీ లక్ష్యాలను ఎంపిక చేసుకుని వాటిని పూర్తిచేసేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా ప్రగతిపై సమీక్షించారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, తదితరులు ఉన్నారు.

## బర్త్ సర్టిఫికేట్లు వేగవంతం చేయాలి



**కోవూరు, జూన్ 17 ప్రభాతవార్త :** కోవూరు మండలం కాలనీ ప్రాంతంలో బర్త్ సర్టిఫికేట్ లేని కుటుంబాలను గుర్తించి వారందరికీ వీటిని యుద్ధ ప్రతిపదికన అందజేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని డీఎల్‌డీవో వసుమతి అన్నారు. కోవూరు మండలం పెళ్లకూరుకాలనీ ప్రాంతంలోని గ్రామ సచివాలయం-3 ప్రాంతంలో ఐసీడీఎస్ గ్రామ సచివాలయాల సంయుక్త ఆధ్వర్యంలో బర్త్ సర్టిఫికేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వలంటీర్ వారి వారి పరిధిలోని 50 కుటుంబాల్లో ఇంకా ఎవరికైనా బర్త్ సర్టిఫికేట్ లేని వారిని గుర్తించి ఆ వివరాలను సంబంధిత గ్రామ సచివాలయాల్లో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమాన్ని వేగవంతం చేయడమే కాకుండా అర్హులందరికీ వీటిని అందించేలా ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీవో జ్యోతి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాధిక , ప్రసన్నలక్ష్మి, సచివాలయ కార్యదర్శి చందన, అంగన్‌వాడీ కార్యకర్తలు సుమతి, నాగమ్మ, ఆయాలు , తదితరులు ఉన్నారు.

## అర్హులందరికీ పథకాలు అందాలి




**కోవూరు, జూన్ 17 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల పరిధిలో అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని మండల పరిషత్ సమావేశ మందిరంలో శనివారం కోవూరు మండలంలోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులతో జగనన్న సురక్ష కార్యక్రమంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏదైనా పత్రాలకు సంబంధించి సర్టిఫికేట్లకు లేదా సంక్షేమ పథకాలకు సంబంధించిన ఏమైనా సమస్యలు ఉంటే వాటిని యుద్ధప్రాతిపదికన పరిష్కరించేందుకే ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ముఖ్యంగా ఇప్పటికే ప్రజల ఫిర్యాదుల కోసం జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి అనుసంధానంగా ఈ పథకం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమం జూలై 1 నుంచి నెల రోజుల పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని, వలంటీర్లు ఈ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి పెట్టేలా సచివాలయ ఉద్యోగులు తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష కార్యక్రమానికి సంబంధించి ఏయే కార్యక్రమాలను చేపట్టాలో వీడియో ద్వారా సచివాలయ ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఆదినారాయణ రావు, గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్యలు పలు సూచనలు చేశారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి




**గంగవరం(కోవూరు,) జూన్ 17 ప్రభాతవార్త** : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ఈ రెవెన్యూ సదస్సులను సంబంధిత గ్రామాల్లోని రైతులు, ప్రజలు పూర్తిస్థాయిలో ఉపయోగించుకోవాలని తహసీల్దార్ ఎం. పద్మజ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఎవరికైనా రెవెన్యూపరమైన సమస్యలు ఉన్నా ఇతరత్రా సమసనయలు ఏమైనా ఉంటే వాటిని ఈ సదస్సు దృష్టికి తీసుకువచ్చి వాటిని సకాలంలో పరిష్కరించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గంగవరం గ్రామ పంచాయతీ సర్పంచ్ వై. లక్ష్మీకుమారి, గ్రామ రెవెన్యూ అధికారి జయరాజ్, పంచాయతీ కార్యదర్శి కరుణ, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి




**కోవూరు, జూన్ 17 ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాల సేవలను సంబంధిత కేంద్రాల పరిధిలోని తల్లిదండ్రులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అంగన్‌వాడీ కార్యకర్త ఎన్.సుప్రియ తెలిపారు. కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పాటూరు సెక్టార్ పరిధిలో ఉన్న పోతిరెడ్డిపాలెం అంగన్‌వాడీ కేంద్రం-2లో శనివారం జనభాగీదారీ కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే కాకుండా ర్యాలీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో మూడేళ్లు నిండిన చిన్నారులకు ఆట పాటలతో విద్యను అందించడమే కాకుండా ప్రభుత్వం అందించే బలవర్థకమైన పోషకాహారాలను వారికి అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త కె. సలోమి, ఆయాలు, తల్లిదండ్రులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కార్పొరేట్ విద్య



పోతిరెడ్డిపాలెం(కోవూరు,) జూన్ 17 ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రైవేట్‌కు ధీటుగా కార్పొరేట్ విద్యను అందించాలన్నదే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని, ఈ కారణంగానే కోట్లాది రూపాయలు విద్యార్థుల కోసం వ్యయం చేసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలను అందజేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ శ్రీవాణి అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యాకానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చివేసేలా ముఖ్యమంత్రి దృష్టి పెట్టారన్నారు. అదేవిధంగా జగనన్న గోరుముద్ద ద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని విద్యార్థులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## నారాయణలో ఉచిత చర్మవ్యాధుల వైద్య శిబిరం

**నెల్లూరు జూన్ 17, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని నారాయణ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో అన్ని రకాల చర్మవ్యాధులకు, సున్నితమైన చర్మ సౌందర్యానికి నెలరోజులపాటు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిసు ్తన్నామని ఆ ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి తెలిపారు. చర్మవ్యాధుల చికిత్సా శిబిరానికి సంబంధించిన గోడపత్రికలను శనివారం నారాయణ ఆసుపత్రిలో స్కిన్ డాక్టర్లతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తీసుకునే ఆహారం, వాతావరణం, బాహ్య కారకాలు, రసాయనాలు తదితర కారణాల వల్ల చర్మపు అలెర్జీలు వస్తాయన్నారు. ఫలితంగా చర్మపు నిగారింపు తగ్గిపోతుందన్నారు. ఇలా చర్మపు సమస్యలతో బాధపడేవారు సురక్షిత సేవా చికిత్సలను ఉచితంగా అందిస్తామన్నార. డాక్టర్ కన్సల్టేషన్‌తోపాటు రూ.1700 విలువ గల ప్రాథమిక రక్త, మూత్ర పరీక్షలు ఉచితంగా చేస్తామని పేర్కొన్నారు. బొల్లి, సోరియాసిస్ సమస్యలకు ఫోటోథెరపి కీలాయిడ్స్ కణితులకు ఇంజెక్షన్, అరిచేతులు, అరికాళ్ళ చెమటలకు అయాన్టోఫోరోసిస్, పులిపిర్లకు కాటరైజేషన్ లాంటి చికిత్సలకు కూడా ఉచితంగా అందిస్తామన్నారు. అవాంఛిత రోమాలు, టాటూస్ తొలగించడం, మచ్చలు తొలగించేందుకు లేజర్ చికిత్స, ముఖవర్చస్సు, మంగు ఇతర మచ్చల కోసం చేసే కెమికల్స్‌ఫీల్స్‌పై, మాడుపై వెంట్రుకలు పెరిగేందుకు పిఆర్‌పి లాంటి చికిత్సలపై ప్రత్యేక రాయితీ ఇస్తున్నామన్నారు. ఈ ఉచిత శిబిరం ఈనెల 19 నుండి జూలై 18వరకు ఉంటుందన్నారు. ఈ ప్యాకేజీ సేవల కోసం ఓపీ బ్లాక్‌లోని ఐదో అంతస్థులో చర్మ విభాగంలో సంప్రదించాలన్నారు. సోమవారం నుండి శనివారం వరకు ఉదయం 9గంటల నుండి సాయంకాలం 4గంటల వరకు ఈ శిబిరం కొనసాగుతుందన్నారు. ముందస్తు పేరు నమోదు కోసం, సలహాల కోసం 9640100555,7331170063 ఫోన్లకు చెయ్యవచ్చన్నారు. ఈ సమావేశంలో చర్మ విభాగం వైద్యులు డాక్టర్ షబానా, డాక్టర్ ఉదయకిరణ్‌లు పాల్గొన్నారు.

## రోడ్లును వెంటనే పూర్తి చేయాలి



**నెల్లూరు జూన్ 17, ప్రభాతవార్త-వైద్యం** గత టీడీపీ హయాంలో వేసి తొంబైశాతం పూర్తి చేసిన పనులను, వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ళు పూర్తి అయినా మిగిలిన 10శాతం పనులను కూడా పూర్తి చేయకపోవడం దారుణమని తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు కార్యదర్శి కనపర్తి.గంగాధర్ డిమాండ్ చేశారు. శనివారం రూరల్ నియోజకవర్గ పరిధిలోని 29వ డివిజను పరిధిలోని మహాత్మాగాంధీ నగర్, వెంకటరెడ్డి నగర్, సుభాష్‌చంద్రబోస్ నగర్లలో సీసీరోడ్లు వెంటనే పూర్తి చేయాలని స్థానిక టీడీపీ నేతలతో కలిసి నెల్లూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, రూరల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ షేక్.అబ్దుల్‌అజీజ్ ఆదేశాలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ టీడీపీ హయాంలో 29వ డివిజనులో సీసీరోడ్లు, వీధిలైట్లు, సైడు కాలువలతోపాటు పార్కును కూడా నిర్మించడం జరిగిందన్నారు. ఈ ప్రాంతంలోనే మిగిలిన 10శాతం పనులు చేయడకోవడం దుర్మార్గమన్నారు. వైసీపీ పాలనలో ఆపార్టీ నేతలు మేము ఈ పనిచేశామని చెప్పుకునే వారు కూడా లేరన్నారు. మిగిలిన పనులను ప్రభుత్వం 15రోజుల్లో పూర్తి చేయని పక్షంలో స్థానిక ప్రజలతో కలిసి టీడీపీ ఆధ్వర్యంలో కమిషనర్ కార్యాలయం ఎదుట పెద్దఎత్తున ఆందోళన చేపడతామని కనపర్తి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు స్థానికులు ఖదీర్, పి.సుధాకర్, సయ్యద్‌దావూద్, బి.కృష్ణ, మస్తాన్, షాజహాన్, మౌలాలి, పి.శివసాయి, సల్మాన్, సయ్యద్‌ఖాదర్, లతీఫ్, హఫీజ్, అబ్బాస్, ఉమర్, హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## స్పాస్టిక్ సెంటర్‌లో ఘనంగా ఫాదర్స్‌డే

**నెల్లూరు జూన్ 17, ప్రభాతవార్త-వైద్యం** నగరంలోని మద్రాసు బస్టాండు సమీపంలోని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలోని మాగుంట.సుబ్బరామిరెడ్డి స్పాస్టిక్ సెంటర్లోని బాలబాలికల తల్లిదండ్రుల దినోత్సవాన్ని రాయల్ లియో క్లబ్ ఆఫ్ నెల్లూరు కార్యదర్శి లియో అభినవ్, అధ్యక్షులు లియో వర్షితల ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ ఎంసీ సభ్యుడు దాసరి.రాజేంద్రప్రసాద్, స్పాస్టిక్ సెంటర్ ప్రిన్సిపల్ గురునాథరావు, లియో వర్షితలు తల్లిదండ్రులకు సన్మానం చేశారు. మానసిక వికలాంగులకు తల్లిదండ్రుల సహకారం చాలా గొప్పదని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్పాస్టిక్ సెంటర్‌లోని పిల్లల, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగనన్న సంరక్షణతో సమస్యలు పరిష్కారం



**ఉదయగిరి జూన్ 17 ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఎపిడిఒ హైజాక్ ప్రవీణ్ ఆద్వర్యంలో జగనన్న సంరక్ష కార యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ హైజాక్ ప్రవీణ్ మాట్లాడుతు ప్రజలందరికి అన్ని సంక్షేమ కార్యక్రమాలు సర్వీసులు అర్హులకు వంద శాతం అందించాలనే ఉద్దేశంతోరాష్ట్ర ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. జూన్ 23 వ తేది జులై 23 వ తేది వరకు సిబ్బంది బృందాలుగా ఏర్పడి ప్రతి వర్కను టైం పిరియడ్‌లో పూర్తి చేయాలని తెలిపారు.ఎంపిడిఒ ,తహసిల్దారు పర్యవేక్షణ ఆఖస్మిక తనీఖిలు ఉంటాయని ఈ సందర్భంగా ఆయన పేర్కున్నారు. వాలింటరీలు వారివారి పరిధిలోని గృహాలను సందర్శించి వారికి కావలసిన సర్టిఫికేట్లను ,భూసమస్యలను తెలుసుకొని వాటిని పై అధికారులకు తెలియజేసి పరిష్కరించే దిశగా కృషి చేయాలని తెలిపారు.ఈకార్యక్రమంలో ఉదయగిరి మండల పరిధిలోని పంచాయితీ సెక్రటరీలు ,డిఎలు, డబ్ల్యూఇఎలు, ఇఒఆర్‌డి,శిక్షణా కార్యక్రమంలో పాల్గోన్నారు.

## ప్యాన్సీ దుకాణంలో చోరి

**ఉదయగిరి జూన్ 17 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం బస్టాండ్ సెంటర్ నుండి గండిపాళెం వైపు వెళ్లే మార్గంలో ఉన్న ప్యాన్సీ దుకాణంలో గుర్తు తెలియని ఇద్దరు మహిళలు,ఒక పురుషుడు చాకచక్యంగా చోరికి పాలుపడ్డారు.ఫిర్యాదు అందుకున్న ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి సిఐ గిరిబాబు సూచనల మేరకు విచారణ చేపట్టారు.సిపి పుటేజిలు పరిశీలించిన ఆయన మాట్లాడుతు మాసాయిపేట కు చెందిన ఆర్.కుమార్ ఉదయగిరిలోని ఫ్యాన్సీ దుకాణంలోకి రావడం జరిగిందని,ఆయన దగ్గర ఉన్న పర్స్‌లో బంగారు సరుదు,2 వేల రూపాయాలు నగదు రెండు వెండి గొలుసులు చోరికి గురైయ్యాయని తెలిపారు. సిపి పుటేజ్ ఆదారంగా నిందితులను పట్టుకున్నందుకు బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.త్వరలోనే నిందితులను పట్టుకొని కోర్టుకు హాజరు పరచనున్నట్లు తెలిపారు.

## కోడి పందాల స్థావరాలపై పోలీసుల దాడులు




**ఉదయగిరి జూన్ 17 ప్రభాతవార్త** ఉదయగిరి మండలం వడ్లమూడిపల్లి ఆటవీ ప్రాంతంలో కోడి పందెలా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు.పక్కా సమాచారంతో సిఐ గిరిబాబు ఆద్వర్యంలో ఎస్‌ఐ కర్నాటి ఇంద్రసేనారెడ్డి తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 5 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుండి 8 వేల 6 వందల రూపాయాలు నగదు,ఒక కోడి ,పదిమోటార్ బైకులను,ఒక కారు సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిఐ గిరిబాబు మాట్లాడుతు సర్కిల్ పరిధిలో ఎవ్వరైనా చట్ట వ్యతిరేఖ కార్యక్రమాలు నిర్వహిస్తే కఠినంగా వ్యవహారిస్తామని హెచ్చరించారు. నిందితులపై పలు సెక్షన్లతో కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరుస్తున్నట్లు తెలిపారు. చాకచక్యంగా వ్యవహారించి నిందితులను పట్టుకున్న ఎస్‌ఐని,సిబ్బందిని ఆయన అభినందించారు.

## శ్రీ ప్రసన్నుడి హుండీ ఆదాయం 19.74 లక్షలు



**బిట్రగుంట, జూన్ 17 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండబిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం శ్రీ స్వామి వారి, అమ్మవార్ల హుండీ లెక్కింపు నిర్వహించారు. గడిచిన మూడు నెలలకు గాను హుండీ లెక్కింపులో 19 లక్షల 74 వేల 61 రూపాయి ఆదాయం దేవస్థానానికి లభించిందని ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరాంమాల్యాద్రి, ఇవో రాధాకృష్ణలు తెలిపారు. కోవూరు దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు చైతన్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ హుండీ లెక్కింపులో ధర్మకర్తల మండలి సభ్యులు అరవ తులసిరాం, కొర్సిపాటి ఓబుల్‌రెడ్డిలు పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## టిడిపి నేతలతో బొల్లినేని సమావేశం



వింజమూరు, జూన్17ప్రభాతవార్త: తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు నెల్లూరు జిల్లాలో చేపడుతున్న యువగళం పాదయాత్ర రూట్‌మాప్ ఉదయగిరి నియోజకవర్గం లో పాదయాత్రను విజయవంతం చేసే దిశగా శనివారం మండల టిడిపి నేతలతో మాజీ ఎమ్మెల్యే బొల్లినేని రామారావ్ బేటీ అయ్యారు. స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో బొల్లినేని మాట్లాడుతూ నియోజకవర్గంలో వింజమూరు మండలం అతి పెద్దదిగా ఉన్నందున ఇటీవల టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ప్రజారంజకమైన మానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను క్షేత్ర స్థాయిలో ప్రతి గ్రామంలో ఉన్న సమస్యలను సమగ్రంగా వివరించి ప్రజలు టిడిపి వైపు మరింత ఆకర్షితులయ్యేలా నేతలు, కార్యకర్తలు ఇప్పటి నుండే కృషి చేస్తూ సార్వత్రిక ఎన్నికల సమరానికి సమాయత్తం కావాలని పార్టీ శ్రేణులకు బొల్లినేని సూచించారు. ఉదయగిరి నియోజకవర్గంలో నారా లోకేష్ పాదయాత్ర రూట్‌మాప్ గురించి యువగళం పాదయాత్రపై జిల్లాలో అగ్రగామిగా జరిగేలా ఆదివారం కలిగిరి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గస్థాయి ముఖ్యనేతలతో చర్చిస్తారన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి, టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు, ఉదయగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జ్ దంతులూరి వెంకటేశ్వర్లు, టిడిపి పట్టణ అధ్యక్షుడు కోడూరు నాగిరెడ్డి, ఏరియా క్లస్టర్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, టిడిపి వాణిజ్యవిభాగ ప్రతినిధులు చావా మహేంద్ర, చెన్నుపాటి ప్రసాద్, పట్టణ మాజీ అధ్యక్షుడు మంచాల శ్రీనివాసులునాయుడు, మండల ప్రధాన కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, బిసి సంఘం నేత ముంతా శ్రీనివాసులు, నీలం పెరుమాళ్ళు, నాయకులు దామెర రమణయ్య, రవి, పేరచర్ల సుబ్బారావ్ తదితరులు పాల్గొనా న్నరు.

## జిల్లాస్థాయిలో ప్రతిభకనపరచిన జడ్పీ హైస్కూల్



**విం జ మూ రు, జూ న్ 17 ప్ర భా త వా ర్త:** జిల్లా స్థాయిలో ప్రభుత్వ బాలుర జిల్లాపరి షత్ ఉన్నతపాఠశాల విద్యా ర్థులు 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో తమ సత్తాచాటి ప్రభుత్వ పాఠశాలకు వన్నె తెచ్చారు. ఇందులో భా గంగా జిల్లాలోనే తృతీయస్థానం, నియోజకవర్గ పరిధిలో ప్రథమస్థానం కైవసం చేసుకున్నారు. ఇటీవల వెలువడిన 10వ తరగతి పరిక్షా ఫలితాల్లో బాలుర ఉన్నతపాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య గర్వంగా చెప్పారు. వింజమూరు నివాసులైన కల్లెం నాగసీతారామిరెడ్డి-సుజాతలక్ష్మిల కుమార్తె కల్లెం తులసీశ్రీరెడ్డి 600లకు గాను 588మార్కులు సాధించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ప్రోత్సహించేందుకు జగనన్న ఆణిముత్యాల పేరిట 10వ తరగతి , ఇంటర్‌లో అత్యధికమార్కులు సాధించిన విద్యార్థులను అభినందిస్తూ నగదు ప్రోత్సాహకాలను ప్రకటించిన విషయం విదితమే. దీంతో పోటీతత్వం పెరిగి విద్యార్థులు శ్రద్ధతో ఉత్తమ ఫలితాలను సాధించారు. నెల్లూరు వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి , కలెక్టర్ హరినారాయణన్ ల చేతులమీదుగా ప్రతిభకనపరిచిన విద్యార్థులను అభినందించి నగదు పురస్కారాన్ని అందించారని మాలకొండయ్య తెలిపారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులందరూ సమిష్టిగా కష్టపడి పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించారని అభినందించారు.

## యువగళంపాదయాత్రలో 'గూడా' దంపతులు



**వింజమూరు, జూన్17ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి , యువగళం పాదయాత్ర సృష్టికర్త నారా లోకేష్‌బాబు నెల్లూరుజిల్లాలో చేపడుతున్న పాదయాత్రకు వింజమూరు మండల టిడిపి మాజీ కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఆయన సతీమణి రమాదేవి , కుమారుడు నవీన్‌లో పాదయాత్రలో పాల్గొని సంఘీభావం తెలిపారు. శనివారం రాపూరు మండలంలోని కుల్లూరు వద్ద గూడా నరసారెడ్డి కుటుంబ సభ్యులు నారాలోకేష్‌బాబును కలిసి అభినందనలు తెలిపి ఆయనతోపాటు పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడా నరసారెడ్డి మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రకు అన్ని వర్గాల నుండి అపూర్వ స్పందన లభిస్తుందన్నారు. వేలాదిమంది ప్రజలు, కార్యకర్తలు, అభిమానులు, నాయకులు స్వచ్ఛందంగా యువగళం పాదయాత్రలో పాల్గొంటున్నారని హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో టిడిపి అఖండ విజయం సాధిస్తుందన్నారు. ఇందుకు యువగళం పాదయాత్రకు ప్రజలు పడుతున్న నీరాజనమే నిదర్శనమన్నారు.

## జనసేన మేనిఫేస్టోలో అగ్రిగోల్డ్ బాధితుల అంశం



**నెల్లూరు, జూన్16 ప్రభాతవార్త-విద్య** తమ అధినేత పవన్‌కళ్యాణ్‌తో చర్చించి అగ్రిగోల్డ్ భాదితుల అంశాన్ని తమ పార్టీ మేనిఫేస్టోలో చేర్చేలా కృషిచేస్తామని జనసేన పార్టీ నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు పేరొ కన్నారు. శనివారం నగరంలోని స్థానిక మైపాడుగేట్ సెంటర్ కేపికే హాల్ లో నిర్వహించిన అఖిలపక్ష పార్టీల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అగ్రిగోల్ ్డ బాధితుల వెతలు వర్ణనాతీరంగా ఉన్నాయన్నారు. వారి న్యాయమైన డిమాండ్స్‌ను తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అయినా ప్రభుత్వం పట్టించుకోవపోవటం దారుణమన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూరైనా బాధితులకు చేసిన న్యాయం శూన్యమన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేసేందుకు అఖిలపక్ష పార్టీలు చేయతలపెట్టిన ఆందోళణలకు తమ పార్టీ తరపున పూర్తి మద్దతు ప్రకటిస్తున్నామని స్పష్టంచేశారు. ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు తమ అధినేత చేపట్టిన వారాహి యాత్ర జిల్లాలోకి ప్రవేశించగానే అగ్రిగోల్డ్ అంశానే ప్రధాన అజెండాగా వినిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, బిఎస్పీ, కాంగ్రెస్, తదితరులు పాల్గొన్నారు.

## కోనలో వైభవంగా నృసింహుని కళ్యాణమహోత్సవం



**పెంచలకోన(రాపూరు), జూన్17ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలోని శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణమహోత్సవం శనివారంవైభవంగా నిర్వహించారు. ఇందులో బాగంగా తెల్లవారుజామున 4 గంటలకు స్వామి వారి మూలవిరాట్‌కు ప్రత్యేకంగా అభిషేకం, పూజాలు, గోపూజ, ప్రత్యేక ఆలంకారం నిర్వహిం చారు. ఉదయం 10 గంటలకు స్వామి వారి ఆస్థానమండపంలో స్వామి, అమ్మవార్ల వార్లకు వేదమంత్రోచ్చరణల మద్య వేదపండితులు స్వామి, అమ్మవార్ల కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చి ఉత్సవం నిర్వహించి స్వామి వారి సహస్ర దీపాలంకరణ మండపంలో వుంచి సహస్రదీపాలంకరణ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గోనిస్వామి అమ్మవార్లను దర్శించుకోని పూజలునిర్వహించారు. భక్తులకు కావాలసి భోజన ,వసతి ఏర్పాట్లును ఆలయ సహాయక కమీషనర్ కోవూరు జనార్ధన్ రెడ్డి, ఆలయ సిబ్బంది పర్యవేక్షించారు.

## సైదాపురంలో రేపటి మందకృష్ణ మాదిగ సమావేశాన్ని విజయవంతం చేయాలి



**రాపూరు, జూన్17ప్రభాతవార్త** వెంకటగిరి నియోజకవర్గంలోని సైదాపురం మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం జరగనున్న యంఆర్‌పిఎస్, ఎంఎస్పీ, ఎంఇఎఫ్ఎం, ఎస్.ఎఫ్ వికాలంగుల సమావేశాన్ని విజయవంం చేయాలని వెంకటగిరి నియోజకవర్గం యంఆర్‌పిఎస్‌ఇన్‌చార్జ్ మహాజన సోషలిస్ట్ ఫార్టీ జిల్లా నాయకుడు గోవిందు రంగయ్య శనివారం కోరారు. ఈ సమావేశానికి ముఖ్య అథిదిగా యంఆర్‌పిఎస్ వ్యవస్థాపక ఆధ్యక్షుడు, మహాజన సోసలిస్ట్ పార్టీ ఆధ్యక్షుడు మందకృష్ణ మాదిగ హాజరైతారని ఆయన తెలిపారు. ఈ సమావేశానికి వెంకటగిరి నియోజకవర్గంలోని మాదిగలు, మాదిగల ఉప కులాలు, వికలాంగులు, అధిక సంఖ్యలో హజరైసమీక్షా సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. సైదాపురంలోని డాక్టర్ బి, ఆర్. అంబేద్కర్, బాబు జగజ్జీవన రామ్ విగ్రహాల వద్ద సోమవారం సాయంత్రం ఈ సమావేశం వుంటుందని ఆయన పేర్కొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటానని మాట తప్పిన జగన్




**నెల్లూరు జూన్ 17, ప్రభాతవార్త-వైద్యం** జగన్‌మోహన్‌రెడ్డి తాను అధికారంలోకి రాగానే అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకుంటామని, అధికారం చేపట్టిన తరువాత మాట తప్పాడని నెల్లూరు రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే కోటంరెడ్డి. శ్రీధర్‌రెడ్డి, టీడీపీ నెల్లూరు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి చేజర్ల. వెంకటేశ్వర్లురెడ్డిలు పేర్కొన్నారు. శనివారం మైపాడు గేటు సెంటర్లో ఉన్న కేపిఆర్ గ్రాండ్ కళ్యాణ మండపంలో అగ్రిగోల్డ్ బాధితుల న్యాయమైన ప్రజా పోరాటాలకు మద్దతుగా జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల ప్రజా సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి. శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ 9ఏళ్ళుగా అగ్రిగోల్డ్ బాధితులు అన్ని రకాలుగా నష్టపోయారన్నారు. పాదయాత్రలో అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన హామీని జగన్ వమ్ము చేశాడన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి, అగ్రిగోల్డ్ బాధితులకు అండగా నిలవాలని, లేనిపక్షంలో వారు చేసే ప్రతి పోరాటంలో నేను ఎప్పుడూ వారికి తోడుగా ఉంటానని శ్రీధర్‌రెడ్డి తెలిపారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో జనసేన పార్టీ సుజయ్, పలు రాజకీయ పార్టీల నాయకులు, బాధితులు పాల్గొన్నారు.

## పేద,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే జగనన్న ద్యేయం



**సీతారామపురం జూన్ 17 ప్రభాతవార్త** రాష్ట్ర ప్రజలు మరోసారి జగనన్నకు అండగా నిలబడి ముఖ్యమంత్రిగా చేసుకుందామనిఆశతో ఉన్నారని రాష్ట్ర బిసి కార్పోరేషన్ డైరక్టర్ వైఎస్ఆర్‌సిపి ,రాష్ట్ర పంచాయితీరాజ్ వింగ్‌కార్యదర్శి పి.సి అల్లూరురాజు పేర్కున్నారు. శనివారం సీతారామపురం పంచాయితీలోని నూతివారికొట్టాలు, బెస్తకాలనీలలో ఆయన పర్యటించి వైసిపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు లబ్దిదారులకు పూర్తి స్దాయిలో అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు పేద ప్రజల అభ్యున్నతే ద్యేయంగా పనిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ఆయన ఎప్పుడు పేద బడుగు ,బలహీనవర్గాల ప్రజలను నమ్ముకున్నారని నవరత్నాలే కాకుండా అనేక సంక్షేమపథకాలను ప్రవేశపెట్టి అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా లబ్దిని నేరుగా ప్రజలకే అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైసిపి ప్రభుత్వ మన్నారు. ఉదయగిరి ప్రస్తుత ఎమ్మెల్యే వైఎస్ఆర్‌సిపి గుర్తుపై గెలిచి పార్టీకి వెన్నుపోటు పోడిచారని, ప్రస్తుతం ఉదయగిరి నియోజకవర్గంలో ఎవ్వరికి ఇన్‌చార్జి పదవి ఇచ్చినా రాబోయే ఎన్నికలలో పార్టీ తరపున ఎవ్వరు పోటి చేసినా వైసిపి విజయానికి ప్రాధాన్యత నిస్తు కష్టపడి పనిచేస్తామని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకుంటామని నూతివారి కొట్టాల బెస్తాకాలనీలలో నూతన సిసిరోడ్లు నిర్మాణాలకోసం మాజీ జడ్‌పిటిసి దుగ్గిరెడ్డిగుర వా రెడ్డితో కలిసి ఇటీవల కలెక్టర్‌దృష్టికి తీసుకొని వెళ్లామని ఆదిశగా పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. గ్రామాలలో ఎఇంటికి వెళ్లిన వైసిపి ప్రభుత్వ పధకాలు పూర్తి స్దాయిలో అందుతున్నాయని వాటిలబ్ది చేకూ రుతుందని సంతోషాన్ని వ్యక్తం చేస్తు తామందరు జగనన్నకు తోడుగా ఉంటామని ప్రజలు హామి ఇచ్చారు.

## అదుపు తప్పి రోడ్డు ప్రక్కకు దూసుకెళ్ళిన కారు



మర్రిపాడు, జూన్17ప్రభాతవార్త: నిత్యం ప్రనమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా నెల్లూరు ముంబై జాతీయ రహదారి నిలుస్తోంది. రోడ్డు సరిగా లేకనో , డ్రైవర్ల నిర్లక్ష్యమోకానీ ప్రమాదాలు నిత్యం ఏదో ఒక వైపు జరుగుతూనే ఉన్నాయి. ఈ ప్రమాదాలను అరికట్టేందుకు ఎన్ని చర్యలు తీసుకున్నా విఫలమవుతున్నాయి. మర్రిపాడు మండల పరిధిలోని నెల్లూరు-ముంబాయి జాతీయ రహదారిపై శనివారం అదుపు తప్పి రోడ్డుపక్కకు ఒక కారు దూసుకెళ్ళింది. మైసూరు దర్గాకి వెళ్ళి బుచ్చికి తిరిగి వస్తున్న సమయంలో ఈప్రమాదం మర్రిపాడు బద్వేల్ మధ్యగల కొండదగ్గర చోటు చేసుుంది. కారులో 6మందితో సహా ఒక చిన్న పాప ప్రయాణిస్తుండగా ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగలేదని అక్కడి స్థానికులు తెలిపారు.

## కావలిలో క్యాన్సర్ స్కీనింగ్ పరీక్షలు నిర్వహించడం ప్రశంసనీయం



**కావలి, జూన్ 17 ప్రభాతవార్త** గ్రేస్ ఫౌండేషన్ నిర్వాహకులు కావలి ఏరియా వైద్యశాలలో ఉచితంగా క్యాన్సర్ స్కీనింగ్ పరీక్షలు నిర్వహించడం ఎంతైనా ప్రశంసనీయమని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఏరియా వైద్యశాల ఆవరణలో ప్రభుత్వ సహకారంతో శనివారం ఉచిత క్యాన్సర్ వైద్యశిబిరం, స్కీనింగ్ కార్యక్రమాన్ని గ్రేస్ ఫౌండేషన్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. ఎంతో ఖర్చుతో కూడిన ఈ వైద్యాన్ని ఉచితంగా అందజేయడం అభినందనీయమన్నారు. ఈ ఉచిత శిబిరంలో 480 మంది పాల్గొనగా 185 మందికి స్కీనింగ్ పరీక్షలు నిర్వహించారు. పేద వారిని ఆదుకునేందుకు ఇది మంచి కార్యక్రమమన్నారు. గ్రేస్ ఫౌండేషన్ ఇలాంటి ఉచిత వైద్యశిబిరాలు నిర్వహించి పేద ప్రజలను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమీషన్ వైస్ చైర్మన్ డాక్టర్ డేనియేల్, డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ యం. పెంచలయ్య, డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో డాక్టర్ బ్రిజిత, డిస్ట్రిక్ట్ మైనార్టీ ఆఫీసర్ నిర్మలాదేవి, ఏరియా వైద్యశాల సూపరింటెండెంట్ పద్మావతి, కావలి మున్సిపల్ కమిషనర్ కిరణ్, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్, మాజీ మండలాధ్యక్షుడు నాయుడు రాంప్రసాద్, వైసిపి పట్టణ మాజీ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైసిపి నేతలు, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రాంబాబు కుటుంబానికి ఆనం పరామర్శ



చేజర్ల, జూన్17ప్రభాతవార్త: చేజర్ల మండలం వావిలేరు సర్పంచ్ గోనుగుంట రాంబాబు కుటుంబ సభ్యులను వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి శనివారం పరామర్శించారు. రాంబాబు సోదరుడు లక్ష్మణబాబు ఇటీవల మృతిచెందడంతో రాంనారాయణరెడ్డి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి సానుభూతిని తెలిపారు. లక్ష్మణబాబు చిత్రపటానికి నివాళులర్పించారు. టిడిపి నాయకులు వేలూరు కేశవచౌదరి, మోదేపల్లి పెంచలనాయుడు, మోదేపల్లి నవకృష్ణచౌదరి, వెంకటేశ్వర్లు, వెంకటయ్య తదితరులున్నారు.

## 2.5లక్షల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణం



**గుడ్లూరు, జూన్17, ప్రభాతవార్త** మండలకేంద్రమైన గుడ్లూరు ఎంపిడివో కార్యాలయ ఆవరణలో ముందున్న భూమిని లెవల్ చేసి డస్ట్ ఏర్పాటు చేయడంతో పాటు కార్యాలయం ముందు నుంచి ప్రహరీ గోడ వరకు సిసి రోడ్డు నిర్మాణం చేశారు. ఎంపీపీ పులి రమేష్, వైసిపి నాయకులు చిలుకూరి సూర్యనారాయణ, పిఆర్ఏఈ ఇమ్మానియేల్ సిమెంట్ నిర్మాణ పనులను పరిశీలించారు.

## అధికార పార్టీ నేతలు,అధికారుల కనుసైగల్లో గ్రావెల్ దోపిడీ



**కావలి, జూన్ 17 ప్రభాతవార్త** కావలి నియోజకవర్గంలో అధికార పార్టీ నేతలతో అధికారులు కుమ్మక్కై రౌండ్‌దిక్లాక్ గ్రావెల్ దోపిడీ యథేచ్ఛగా సాగుతోందని తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆరోపించారు. శనివారం నెల్లూరులోని జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మానాధ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయనతో మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో రేయి పగలు తేడా లేకుండా అక్రమంగా గ్రావెల్‌ను తరలిస్తున్నారని మాలేపాటి తెలిపారు. గ్రావెల్ దోపిడీని అరికట్టాలని ఆందోళనలు చేపట్టినా, పత్రికా సమావేశాలు నిర్వహించినా అధికారులు మాత్రం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆయన ఫిర్యాదు చేశారు. రెవెన్యూ, మైనింగ్, పోలీస్ శాఖల అధికారులకు ఫోటోలతో సహా అక్రమ గ్రావెల్ దోపిడీపై చూపించినా వారిలో ఏ మాత్రం స్పందన లేదని మాలేపాటి దుయ్యబట్టారు. దీంతో యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ సాగిస్తూ కోట్లాది రూపాయలు కొల్లకొడుతూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారన్నారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలోని చవటపుత్తేడు, దామవరం, బోగోలు మండలం తిప్ప పోలీస్ స్టేషన్ సమీపంలో, కావలి మండలం రుద్రకోట చెరువు, కొండ, ప్రైవేట్ భూమి, కొత్తపల్లి చెరువు తదితర ప్రాంతాలలో ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా పగలు, రాత్రి లేకుండా అధికార పార్టీ నాయకుల అండదండలతో జెసిబిల ద్వారా గ్రావెల్‌ను తవ్వి అక్రమంగా టిప్పర్లలో గత నాలుగేళ్లుగా విచ్చలవిడిగా తరలిస్తున్నారని ఫిర్యాదు చేశారు. రైతులు ఇళ్ల దగ్గర చదును చేసుకునేందుకు గ్రావెల్‌ను తీసుకెళ్తుంటే ఆ ట్రాక్టర్లను ఆపి పోలీస్, ఇతర శాఖల అధికారులచే అధికార పార్టీ నేతలు వేధిస్తున్నారన్నారు. రైతులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. మండల స్థాయిల్లో తహశీల్దార్లు, డివిజన్ స్థాయిలో ఆర్డీవోకు ఫోటోలతో అక్రమ గ్రావెల్ తరలింపును చూపించినా పట్టించుకోవడం లేదన్నారు. సహజ వనరులకు, జీవజాలానికి, పర్యావరణానికి తీరని నష్టం కలుగుతుందన్నారు. సంబంధిత వ్యక్తులు, అధికారులపై విచారణ జరిపి సివిల్, క్రిమినల్ చర్యలు చేపట్టాలని మాలేపాటి డిమాండ్ చేశారు. ఆయన వెంట టిడిపి నేత పలగాటి శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మెట్టలో మెరిసిన జగనన్న ఆణిముత్యం



మర్రిపాడు, జూన్17ప్రభాతవార్త: మర్రిపాడు మండల ంలోని నందవరం మోడల్ స్కూల్ విద్యార్థిని ముప్పాళ్ళ కవిత ఇంటర్‌బైపిసిలో 976మార్కులు సాధించి జిల్లా ఫస్ట్‌గా నిలిచింది. ఈనేపథ్యంలో రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, తూర్పురాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పి. చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ చేతులమీదుగా ఘన సన్మానం, 50వేల రూపాయల నగదు ప్రోత్సాహకాన్ని అందుకుంది. ఈసందర్భంగా స్కూల్ ప్రిన్స్‌పాల్ పేట శ్రీనివాసులును సన్మానించారు. ఈ సందర్భంగా కవితను ఉపాధ్యాయులు అభినందించారు .